www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 111 | గురువారం 20 ఆగష్టు 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాటోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00



## రాష్ట్ర గీతమే ఫస్ట్ మద్రాస్ హైకోర్టు

**తమిళనాడు19:** తమిళనాడులో ప్రభుత్వ కార్యక్రమాలలో మొదటగా రాష్ట్ర గీతం 'తమిళ్ తాయ్ వాళ్తు'ను ఆలపించాలని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. ఇటీవల కేంద్ర హోం శాఖ జారీ చేసిన సర్క్యులర్‌లో వందేమాతరం ముందు పాడాలని ఎక్కడా పేర్కొనలేదని, రాష్ట్ర గీతాన్ని చివరి స్థానానికి నెట్టేయలేదని కోర్టు వ్యాఖ్యానించింది. చెన్నైకి చెందిన అనన్య రాధాకృష్ణన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఈ స్పష్టత వచ్చింది. ప్రభుత్వ కార్యక్రమాలను తమిళ గీతంతో ప్రారంభించి, జాతీయ గీతంతో ముగించడం తమిళనాడులో చాలాకాలంగా వస్తున్న సంప్రదాయమని పిటిషనర్ వాదించారు. అయితే, ఇరుపక్షాల వాదనలు అనంతరం పిటిషన్‌పై హైకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది.



2వ పేజీలో...

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**రైలు, రహదారి మౌలిక సదుపాయాలకు పెద్దపీట**

**రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆమోదం**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 19:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం

## నకిలీ టికెట్లతో జెడ్డా వెళ్లేందుకు యత్నం..
## శంషాబాద్‌లో దంపతులు అరెస్ట్



**హైదరాబాద్19:** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నకిలీ విమాన టికెట్లతో జెడ్డా వెళ్లేందుకు ప్రయత్నించిన దంపతులను అధికారులు పట్టుకున్నారు. ఖతార్ ఎయిర్‌లైన్స్ విమాన టికెట్లను అధికారులకు చూపించగా, అవి నకిలీవని ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించారు. విచారణలో, ఒక ఏజెంట్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసినట్లు దంపతులు తెలిపారు. విదేశాలకు పంపిస్తామని చెప్పి ఏజెంట్ వారిని మోసం చేసి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

# వచ్చే ఎన్నికల్లో 117సీట్లు మావే...

**గీత కార్మికులకు పింఛన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటన**

**వారి కోసం ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి చెట్ల పెంచుతామన్న సీఎం**

**కేసీఆర్ సర్కార్ పిల్లల చదువులను విస్మరించిందని విమర్శలు**

**హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి**

*తెలంగాణలోని గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ గీత కార్మికుడికి పెంఛను అందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన ఈ ప్రకటన చేశారు. గీత కార్మికుల జీవనోపాధిని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యత అని సీఎం స్పష్టం చేశారు. వారి ఉపాధిని పెంచేందుకు ప్రభుత్వ భూములు, కాలువ గట్ల వెంబడి ఈత, తాటి చెట్లను విరివిగా పెంచుతామని తెలిపారు.*

2వ పేజీలో...



## రేగా కాంతారావు పై కేసు కొట్టివేత



**హైదరాబాద్19:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు హై కోర్టు లో భారీ ఊరట లభించింది. పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన లైంగిక వేధింపుల కేసును కొట్టివేసింది. తనపై తప్పుడు కేసు నమోదు చేశారన్న రేగా కాంతారావు వాదనతో కోర్టు ఏకీభవించింది. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ను క్వాష్ చేసింది.

# ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి...

**ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



2వ పేజీలో...

**ఖమ్మం,ఆగస్టు19:** గ్రామీణ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



2వ పేజీలో...

## ఉద్యోగులారా మీరు చేసే యుద్ధంలో మేమే ముందుంటాం

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ 19:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో గ్రాఫర్లను సన్మానించిన కేంద్ర మంత్రిఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఈనెల 27 నుండి ఉద్యోగ సంఘాల జేఏసీ చేపట్టిన పోరుబాటకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేసే యుద్ధంలో బీజేపీ సైనికులే ముందుండి పోరాడేందుకు సిద్ధమన్నారు. ఈ యుద్ధంలో మీ కంటే ముందు మేమే ఉంటాం. పోలీసులు లాఠీఛార్జ్ చేస్తే ఆ దెబ్బలు మేమే తింటాం. తూటాలు పేలిస్తే ఆ

## రైతుకు సకాలంలో
# రుణాలు అందాలి



2వ పేజీలో...

**బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి**

**వారి ఆదాయం పెంచడంలో భాగ స్వామ్యం కావాలి**

**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచన**

**హైదరాబాద్, ఆగస్టు 19:** అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు.



2వ పేజీలో...

**హుస్నాబాద్ యోజకవర్గంలో 'పల్లెపల్లెకు' పొన్నం అన్న**

# పల్లె పల్లెలో ప్రజా పాలన

**హుస్నాబాద్19:** కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం, సైదాపూర్ మండలం దుద్దెనపల్లిపల్లె పల్లెకు పొన్నం అన్న-పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దుద్దెనపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు.అనంతరం రైతు వేదికలో నిర్వహించిన పల్లె పల్లెకు పొన్నం అన్న-పల్లె పల్లెలో ప్రజా ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులతో మంత్రి నేరుగా మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దుద్దెనపల్లిలో ప్రజా పాలన ద్వారా జరిగిన అభివృద్ధి:ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దుద్దెనపల్లి గ్రామంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు. సైదాపూర్ మండలంలో మొదటి దశలో 486 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 370 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 170 ఇళ్లు నిర్మాణ

## హరీష్ రావు, తలసాని శ్రీనివాస యాదవ్‌ల
# హౌజ్ అరెస్ట్...

**టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బిఆర్ఎస్ పిలుపు**





**హైదరాబాద్, ఆగస్ట్ 19:** మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కోకాపేట్ లోని హరీశ్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహ రించారు. సనత్నగర్ టిమ్స్ హాస్పిటల్ సందర్శనకు హరీశ్ రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను చేరువ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా నగరం నలు వైపులా 'టిమ్స్' పేరుతో సూపరస్పెషాలిటీ దవాఖానల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు సనత్నగర్, అల్వాల్, ఎల్బీనగర్ లో మూడు సూపర్ స్పెషాలిటీ దవాఖానల నిర్మాణ పనులకు కేసీఆర్ శంకుస్థాపన చేశారు.

# కాంగ్రెస్‌పార్టీ పై బలోపేతం, సమిష్టి నాయకత్వం

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**




2వ పేజీలో...

**నిజామాబాద్, ఆగస్టు 19:** జిల్లా కేంద్రంలోని దుబ్బలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పీఏసీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి సీతక్క టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితరఅంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

## అనర్హులకు చోటు లేకుండా రెండో విడత జాబితా రూపొందించాలి




**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 19:** ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, తొలి విడత ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అర్హులైన పేదలకు మాత్రమే చోటు కల్పించాలని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, రెండో విడత జాబితాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తొలి విడతలో 8,851 ఇళ్లు మంజూరు కాగా, 1,100 ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. పనులు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలను నివేదిక రూపంలో సమర్పించాలని, వెంటనే నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బేస్‌మెంట్, రూఫ్, స్లాబ్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు. రెండో విడత జాబితా రూపొందించేటప్పుడు అనర్హులకు అవకాశం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని చెప్పారు. గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వస్తున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన వారి వివరాలను గ్రామసభలో ప్రవేశపెట్టి తీర్మానాలు చేయాలని సూచించారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో పాత ఇళ్లకు రూఫ్ బలంగా ఉండి స్లాబ్ నిర్మించుకునే అర్హులైన వారిని గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రకాశ్‌రావు, మేనేజర్ పుష్పలత, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

## ఏకలవ్య గురుకుల పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: కలెక్టర్ కె.హరిత



**కాగజ్‌నగర్/ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 19:** గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన నిర్వహణ కమిటీ సమావేశానికి ఆమె హాజరై పాఠశాలలో విద్యాబోధన, మౌలిక వసతులు, విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో అర్థమయ్యే రీతిలో బోధన అందించి, ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా చూడాలని సూచించారు. రాష్ట్ర సిలబస్ నుంచి సీబీఎస్ఈ సిలబస్‌కు మారుతున్న క్రమంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. మాతృభాష నుంచి ఆంగ్ల మాధ్యమానికి సులభంగా మారేలా అవసరమైన బోధనా విధానాలను అనుసరించాలని తెలిపారు. విద్యార్థుల హాజరుపై అధ్యాపకులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, తరచూ గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి కారణాలను తెలుసుకోవాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. తరగతి గదిలో అనారోగ్యంతో బాధపడుతూ చదువుపై దృష్టి సారించలేని విద్యార్థులను గుర్తించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందేలా చూడాలన్నారు. పాఠశాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, అధ్యాపకులు, నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయలేదు

## చెక్కుల పంపిణీలో జాప్యానికి ఎమ్మెల్యేనే కారణం కాదా

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్



**సిర్పూర్(యు),కెరమెరి ఆగస్టు 19:** కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ ఖండించారు. ప్రభుత్వం ఈ పథకాలను కొనసాగిస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పథకాలను నిలిపివేశారంటూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఇటీవల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌కు సంబంధించిన చెక్కులు కెరమెరి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చాయని ఆయన తెలిపారు. అయితే ఆ చెక్కులు సుమారు నెల రోజులపాటు కార్యాలయంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రోటోకాల్ పేరుతో చెక్కులను సకాలంలో లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా నిలిపివేసింది ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు. చెక్కుల గడువు ముగిసే సమయానికి ఒకరోజు ముందు కెరమెరి కార్యాలయ సిబ్బంది హడావుడిగా లబ్ధిదారులకు వాటిని పంపిణీ చేశారని ఆరోపించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మరుసటి రోజు బ్యాంకులకు వెళ్లగా, వాటి ఎక్స్‌పైరీ తేదీ ముగిసిపోయిందంటూ బ్యాంకు సిబ్బంది తిరిగి పంపించారని తెలిపారు. దీంతో సుమారు 100 మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఉద్దేశించిన సంక్షేమ పథకాల చెక్కులను సకాలంలో పంపిణీ చేయకుండా, గడువు ముగిసేంత వరకు జాప్యం చేయడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ఈ ఘటనకు బాధ్యత ఎవరిదో సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయలేదని, బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని మహమ్మద్ సుజాయిత్ ఖాన్ మండిపడ్డారు. పథకాలపై తప్పుడు ప్రచారం చేయడం మానుకుని, లబ్ధిదారులకు ఎదురైన సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాథోడ్ శంకర్ నాయక్, మొహర్లే బాపురావు, గోగర్ల రాజయ్య, సిడాం జగన్నాథ్ రావు. కోట్రంగే హనుమంతు, పిట్ల గిడ్డప్ప, చెల్ల దుర్గన్న, పెందుర్ వినేష్, కొమురం దేవేందర్, పొర్ల వెంకటేష్ , భూపేందర్, షేక్ మహమ్మద్, అయూబ్ ఖాన్, తదితరులు పాల్గోన్నారు.

# చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపిన నారాయణ పూర్ ముంపు గ్రామస్తులు



**చొప్పదండి,ఆగస్టు 19:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణ పూర్ గ్రామాన్ని మంపు గ్రామంగా ప్రకటించి ముంపు బాధితులకు న్యాయం చేస్తానని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందరి చెవిలో పువ్వు పెడుతున్నాడని ఇంత వరకు పట్టించుకోలేదని గత వారం రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న నారాయణ పూర్ గ్రామస్తులు చెవిలో పువ్వులు పెట్టుకుని బుధవారం వినూత్నంగా నిరసన తెలిపారు.

నారాయణ పూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. మాటలు కాదు... మా గ్రామానికి న్యాయం కావాలి! హామీలు కాదు... ముంపు గ్రామం హోదా కావాలని గ్రామస్తులు తెలిపారు.

# కోర్టు సమన్స్ ధిక్కరణ.. నిందితుడికి జ్యుడీషియల్ రిమాండ్



**సిర్పూర్(యు),కెరమెరి ఆగస్టు 19:** కోర్టు సమన్స్‌ను ధిక్కరించి విచారణకు హాజరుకాని నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు కెరమెరి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడు పటాన్ తయ్యాబ్ ఖాన్ (28)ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.

కెరమెరి మండలం సుల్తాన్‌గూడకు చెందిన పటాన్ తయ్యాబ్ ఖాన్‌పై కెరమెరి పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదై ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో భాగంగా కోర్టు నిందితుడికి సమన్స్ జారీ చేసి నిర్ణీత తేదీన హాజరుకావాలని ఆదేశించింది. అయితే తయ్యాబ్ ఖాన్ కోర్టుకు హాజరుకాకపోవడంతో న్యాయస్థానం అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. దీంతో న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. అనంతరం అతడిని జైలుకు తరలించారు. సమన్స్ అందుకున్న ప్రతి ఒక్కరూ నిర్ణీత తేదీ, సమయంలో కోర్టుకు హాజరుకావాలని ఎస్సై శ్రీకాంత్ సూచించారు. న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు

## ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి

## : డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 19:** ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మానుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. వ్యక్తిగత విమర్శలు, రాజకీయ కక్షలు పక్కనపెట్టి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు వాస్తవాలు మాట్లాడారని సుగుణక్క అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, ఆ అప్పులను తీర్చుకుంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా నిర్మించలేదని మంత్రి ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన ఎమ్మెల్యే.. వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు. అసెంబ్లీ, సెక్రటేరియట్ భవనాలు ఎవరి సొంత ఆస్తులు కావని, ప్రజల సొమ్ముతో ప్రభుత్వ నిధులతో నిర్మించినవేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల భారాన్ని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మోస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవద్దు మహిళలకు కుట్టుమిషన్లు, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసేందుకు మంత్రి వస్తే కార్యక్రమంలో గొడవ సృష్టించే ప్రయత్నం ఎందుకని సుగుణక్క ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను అడ్డుకోవడం వల్ల నష్టం ఆసిఫాబాద్ ప్రజలకే జరుగుతుందని అన్నారు. మంత్రులను కలిసి నియోజకవర్గానికి నిధులు తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. పర్యాటక శాఖ ద్వారా ఆసిఫాబాద్ నియోజకవర్గానికి రూ.10 కోట్లు కేటాయిస్తామని మంత్రి జూపల్లి ప్రకటించడం ఇందుకు నిదర్శనమన్నారు. నియోజకవర్గానికి నిధులు తీసుకొచ్చిన మంత్రిని అభినందించాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. అభివృద్ధి కావాలా.. రాజకీయ రాద్ధాంతం కావాలా అనేది ఎమ్మెల్యే తేల్చుకోవాలని సూచించారు. రోడ్లు, ఇళ్లు, మహిళలకు ఉపాధి, పర్యాటక రంగం, మౌలిక వసతుల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. అభివృద్ధికి అడ్డుపడితే సమాధానం చెప్పేది కాంగ్రెస్ నాయకులు కాదని, ప్రజలేనని హెచ్చరించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కొనసాగుతాయికల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేస్తుందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని సుగుణక్క ఖండించారు. ఆ పథకాలను నిలిపివేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ దురుద్దేశపూరిత ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తరిఖ్, భీమ్‌రావు, కోవా ఇందిరా, మారుతి పటేల్, జాడి వినోద్, శంకర్‌సార్, కిషన్‌గౌడ్, సుజాయిత్‌ఖాన్, మెంగాజీ, చిట్ల నారాయణ, సిడాం తిరుపతి, విజయ, విమల, ఎలగల సాయికుమార్, కమలనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 19:** ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో రుచికరమైన, పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల కేంద్ర వంటశాలను సందర్శించి వివిధ విద్యాసంస్థలకు అల్పాహారం, జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, అసిస్టెంట్ కమిషనర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో జరుగుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్, అక్షయ పాత్ర ఫౌండేషన్, మన్నా ట్రస్ట్ ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంబంధిత విద్యాసంస్థలకు అందించే అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సక్రమంగా, నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన ప్రభుత్వ ఆసుపత్రి లోని బిఈఆర్ఎ గదిని ఆర్ఎంఓ, ఈఎన్‌టి వైద్య నిపుణులు, డిఆర్‌డిఎ సదరం అధికారులతో కలిసి సందర్శించారు. బిఈఆర్ఎ గదిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలను అధికారులతో మాట్లాడి సమీక్షించారు. సంబంధిత గుత్తేదారుతో మాట్లాడి గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అవసరమైన పనులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసి సేవలు సక్రమంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యాశాఖ సమన్వయంతో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం నిర్వహిస్తున్న సదరం ప్రత్యేక శిబిరాన్ని మంచిర్యాల ఆర్ఎంఓ, సదరం అధికారులు, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారిలతో కలిసి సందర్శించి శిబిరంలో జరుగుతున్న ఏర్పాట్లు, పిల్లలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన ధ్రువపత్రాలు, వైద్యపరమైన అంచనాలు, ఇతర సేవలు సులభంగా, సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పిల్లలు, వారి తల్లిదండ్రులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవసరమైన సేవలు అందేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంచార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**నిజామాబాద్, ఆగస్టు 19:** నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి డి.అనసూయ సీతక్కను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. వారితో కొద్దిసేపు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# మందమర్రి యువత చేతుల్లోనే భవిష్యత్ ఉద్యోగమే లక్ష్యం కావాలి

**: మంత్రి వివేక్ ఎంపీ వంశీకృష్ణ**



**,కాతనపల్లి ఆగస్టు 19:** మందమర్రి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పోటీ పరీక్షల్లో విజయవంతంగా చెన్నూరు నియోజకవర్గ యువతను నిలబెట్టడం తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితులు ప్రతిభకు అడ్డంకి కాకూడదు.. ప్రతి పేద విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగం సాధించే స్థాయికి ఎదగాలి అనే లక్ష్యంతో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందమర్రిలో ఏర్పాటు చేసిన కాకా ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ ప్రారంభించారు.

పేదరికం అడ్డంకి కాదు.. ప్రతిభే ఆయుధం: మంత్రి వివేక్

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల యువతకు ఖరీదైన కోచింగ్ భారం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కల పట్టుదల ఉన్న ప్రతి యువతి యువకులకు ఈ కేంద్రం ఒక బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు అందుబాటులో ఉన్న శిక్షణను పూర్తిస్థాయిలో వినియోగించుకుని పట్టుదలతో చదవాలని సూచించారు. అవకాశం మీ ముందుకు వచ్చింది.. ఇక విజయాశీ మీ చేతుల్లోనే ఉందన్నారు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మీ కలలు సహకారం చేసుకోవాలన్నారు యువత మన నియోజకవర్గానికే కాకుండా మన రాష్ట్రానికే కాకుండా మన దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది అన్నారు రాబోయే రోజుల్లో మన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు పెద్దపీట వేస్తుంది అన్నారు మందమర్రి యువత మంచి ఉద్యోగాలు సాధించాలి అని యువతకు మంత్రి దిశానిర్దేశం చేశారు.మందమర్రి నుంచి అత్యధిక సంఖ్యలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు ఎంపికై రాష్ట్రస్థాయిలో ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నైపుణ్యాభివృద్ధి, ప్రత్యేక శిక్షణ, ఉద్యోగ అవకాశాల అనుసంధానం ద్వారా యువత భవిష్యత్తుకు బలమైన మార్గం చూపుతున్నామని తెలిపారు. కేసులు కాదు.. సత్ మంచి ప్రవర్తన కావాలి: ఎంపీ వంశీకృష్ణ

ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో "నీళ్లు, నిధులు, నియామకాలు" ప్రధాన ఆకాంక్షలని, యువతకు నియామకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యతల్లో ఒకటని అన్నారు.యువత భవిష్యత్తును దెబ్బతీసే రాజకీయ వ్యాఖ్యలకు దూరంగా ఉండి, వారి సత్ ప్రవర్తన పై దృష్టి పెట్టాలని సూచించారు. యువతకు కేసులు కావాలా ఉద్యోగాలు కావాలా మీ భవిష్యత్తును మీరే నిర్ణయించుకోవాలి అని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలు సాధించడం కూడా యువతకు మంచి అవకాశమేనని అన్నారు. కేటీఆర్ ఒక్కరే అమెరికా వెళ్లాలా తెలంగాణ యువత విదేశాలకు వెళ్లి మంచి ఉద్యోగాలు సాధించకూడదా అని ప్రశ్నించారు.మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో టిఓఎమ్ సిఓ ఎమ్ ద్వారా తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ తెలిపారు. ప్రభుత్వ శాఖలు, కాకా ఫౌండేషన్ అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

మందమర్రి నుంచి ఉద్యోగ విజయాల పరంపర రావాలిఒక కోచింగ్ సెంటర్ ప్రారంభం కావడం మాత్రమే కాదు.. ఇక్కడి నుంచి వందలాది మంది యువత ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే లక్ష్యం అని నాయకులు పేర్కొన్నారు.కలలు కనడమే కాదు లక్ష్యాన్ని పెట్టుకోవాలి. లక్ష్యాన్ని పెట్టుకోవడమే కాదు.. కష్టపడాలి. కష్టపడడమే కాదు.. విజయం సాధించాలి. మందమర్రి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ విజయాల పరంపర సృష్టించాలని మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాకా ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యువత, పోటీ పరీక్షల లో పాల్గొనే అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసా..

**మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పరామర్శ**
**ఫారెస్ట్ అధికారి నవీన్ దశదిన కర్మకు హాజరు**
**జమ్ము పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు**



**కారేపల్లి, ఆగస్టు 19:** కారేపల్లి మండలంలో వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ బుధవారం పలు కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. వెంకటయ్య తండాకు చెందిన మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు, ఫారెస్ట్ అధికారి బానోత్ నవీన్ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన రాములు నాయక్.. నవీన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం తండా గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ పెద్దమ్మ వాంకుడోత్ జమ్ము పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ రైతుబంధు కన్వీనర్ హన్మకొండ రమేష్, మాజీ సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సర్పంచులు అంగోత్ మత్రు, బానోత్ కుమార్, ప్రియాంక, మాజీ సర్పంచులు భూక్య రంగారావు, బానోత్ రాందాస్, కుర్సం సత్యనారాయణ, బానోత్ రాందాస్ సంధ్య, వాంకుడోత్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ మూడ్ మోహన్ జ్యోతి, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్నతో పాటు నాయకులు బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, కోటప్పారావు, బబ్బుల ఉపేందర్, భూక్య రాంకిషోర్, బానోత్ రాజేష్, బానోత్ కోటి, ధరావత్ వికాస్, వాంకుడోత్ సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర సాగునీరు అందించలేకపోతే రైతులకు
# ఎకరాకు 20 వేలు ఆర్థిక సహాయం ప్రకటించాలి

**పాటంశెట్టి సూర్యచంద్ర**
**జగ్గంపేట నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి**



**జగ్గం పేట19:** పుష్కర ఎత్తిపోతల పథకం పునర్నిర్మాణానికి సుమారు 52 కోట్లతో పాత సిమెంట్ పైప్‌లైన్ స్థానంలో ఎంఎస్ పైప్‌లైన్ ఏర్పాటు, పంప్‌హౌస్, విద్యుత్ సబ్‌స్టేషన్ తదితర పనులు చేపట్టారు.ఈ పనులు వాస్తవానికి వేసవికాలంలో పూర్తిచేసి,ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు నీరు అందించాల్సి ఉంది.అయితే వేసవిలో పూర్తి చేయాల్సిన పనులను వర్షాకాలంలో చేపట్టడం,పనుల్లో వేగం లేకపోవడం వల్ల నేడు వేలాది ఎకరాలకు సాగునీరు అందని పరిస్థితి ఏర్పడిందని సూర్యచంద్ర తెలిపారు.×2025 సెప్టెంబర్ 10న అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, డిసెంబర్ 10 నాటికి టెక్నికల్ శాంక్షన్, టెండర్ ప్రక్రియ పూర్తయినట్లు, 2026 ఫిబ్రవరి 6 నుంచి పనులు ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తి చేసే విధంగా సంబంధిత కాంట్రాక్టర్ మెగా కంపెనీ వారికి వర్క్ ఆర్డర్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.అయితే పనులు ప్రారంభించిన తరువాత కూడా వేగంగా పూర్తి చేయడానికి అవసరమైన యంత్రాలు, సిబ్బందిని సమృద్ధిగా వినియోగించలేదని ఆయన విమర్శించారు.మే 7వ తేదీన తాము పుష్కర పనులను స్వయంగా పరిశీలించినప్పుడు, మూడు నెలల్లో కేవలం సుమారు 10 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన సమయంలో 90 శాతం పనులు పూర్తి చేయడం కష్టమని ముందుగానే అధికారులు, ఎమ్మెల్యే గారి దృష్టికి మీడియా ద్వారా తీసుకెళ్లామని సూర్యచంద్ర తెలిపారు.ఆ సమయంలో కేవలం రెండు ప్రొక్లెయినర్లు మాత్రమే పనిచేస్తున్నాయని, కనీసం 20 ప్రొక్లెయినర్లు, హైడ్రాలు తదితర యంత్రాలను వినియోగించి యుద్ధప్రాతిపదికన పాత పైపులు తొలగించి కొత్త పైపులు ఏర్పాటు చేయాలని కోరామని ఆయన చెప్పారు.అప్పుడే పనులను వేగవంతం చేసి ఉంటే నేడు రైతులకు ఈ దుస్థితి వచ్చేది కాదని అన్నారు.మే 13న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుష్కర పథకాన్ని పరిశీలించి,మే 19న విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తామని ప్రకటించారని సూర్యచంద్ర తెలిపారు.లోకేష్ పర్యటన రద్దు కావడంతో మే 19న ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేసి, జూలై 20 నాటికి తప్పనిసరిగా రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.జూలై 20న పనులను పరిశీలించిన తరువాత కూడా పనులు ఆలస్యంగా ప్రారంభమైనందున పూర్తి కాలేదని, ఆగస్టు 15 నాటికి తప్పనిసరిగా నీరుఅందిస్తామని మరోసారి హామీ ఇచ్చారని తెలిపారు.ఎమ్మెల్యే గారి హామీని నమ్మిన రైతులు నారుమడులు వేసుకున్నారని,ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ బిందెలతో నీరు పోసి నారుమడులను కాపాడుకునే ప్రయత్నం చేశారని, అనేక నారుమ డలు ఇప్పటికే ఎండిపోయాయని సూర్యచంద్ర ఆవేదన వ్యక్తం చేశారుఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఈ పనులకు శంకుస్థాపన ఫిబ్రవరి నెలలోనే సంబంధిత ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు గారి చేతుల మీదుగా నిర్వహించి ఉంటే, వేసవి కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని పనులను వేగంగా పూర్తి చేసే అవకాశం ఉండేదని సూర్యచంద్ర అన్నారు.ఇరిగేషన్ పనులకు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపనాచేయించాలనే నిర్ణయం కారణంగా సమయం వృథా అయిందని ఆయన విమర్శించారుక్షేత్రస్థాయి పరిశీలన అనంతరం మొదటి పైప్ లైన్ పూర్తి కావడానికి మరో 15 నుంచి 20 రోజుల సమయం పడుతుందని, రెండవ పైప్ లైన్ రెండు నుండి మూడు నెలలు కాలం పట్టే పరిస్థితి ఉందని సూర్యచంద్ర తెలిపారు.అదేవిధంగా ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్, పంప్‌హౌస్ పనులు కూడా పూర్తిస్థాయిలో పూర్తికాలేదని ఆయన పేర్కొన్నారురెండు పైప్‌లైన్లు పూర్తయి, మొత్తం ఐదు మోటార్లను నడిపితే సుమారు 8 క్యూమెక్స్ అంటే సెకనుకు 8,000 లీటర్ల నీరు విడుదలవుతుందని సూర్యచంద్ర తెలిపారు.మొదటి పైప్‌లైన్‌లో రెండు మోటార్లతో సుమారు 3.20 క్యూమెక్స్ అంటే సెకనుకు 3,200 లీటర్ల నీరు మాత్రమే అందే అవకాశం ఉంటే, రెండవ పైప్‌లైన్ పూర్తికాకుండా మొత్తం 32,000 ఎకరాల ఆయకట్టుకు అవసరమైన స్థాయిలో సాగునీరు ఎలా అందిస్తారో అధికారులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారూ రైతులకు స్పష్టంగా వివరించాలని ఆయన డిమాండ్ చేశారురైతులను నమ్మించి నారుమడులు వేయించారు గత ఆరు నెలలుగా ఈసంవత్సరం పుష్కర ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని, రైతులు నారుమడులు సిద్ధం చేసుకోవాలని పదేపదే చెప్పడంతో రైతులు ఎమ్మెల్యే గారి హామీలను నమ్మారని సూర్యచంద్ర తెలిపారు రైతులు నారుమడులు వేసుకున్న తరువాత వర్షాలు సకాలంలో పడకపోవడంతో,ఎండలకు నారుమడులు ఎండిపోకుండా బిందెలతో నీరు పోసి కాపాడుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పుడు పుష్కర పనులు పూర్తికాకపోవడంతో వేలాది ఎకరాలకు నాట్లు వేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలి

**ఆగస్టు 23 "ఛలో హైదరాబాద్" కు జైపూర్ నుంచి మద్దతు.**




**మంచిర్యాల ప్రతినిధి , ఆగస్టు 19:** ఉపాధ్యాయుల వృద్ధాప్యానికి భరోసా ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల యూనియన్ డిమాండ్ జన నినాదం మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 19ఆగస్టు 23న హైదరాబాద్ లో జరగనున్న ఛలో హైదరాబాద్ బహిరగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సభను విజయవంతం చేయాలని యూనియన శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆళ్ల రాజేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. 30, 40 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేసినా వృద్ధాప్యంలో కనీస భద్రత లేకపోవడం దురదృష్టకరమని, ప్రతి ఉద్యోగి గౌరవంగా జీవించేందుకు పాత పెన్షన్ విధానమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. సిపిఎస్ ను రద్దు చేయడంతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ డిమాండ్లను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ పోరాటం ఒక్క ఉద్యోగుల కోసమే కాదని, కుటుంబాల భవిష్యత్తు కోసమని, రాష్ట్రవ్యాప్తంగా అందరూ కలిసి ఆగస్టు 23న హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభను చారిత్రాత్మకంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జైపూర్ మండల విద్యాధికారి బి శ్రీనివాస్, జైపూర్ కాంప్లెక్స్ హెచ్ ఎం పి శ్రీనివాస్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని " సిపిఎస్ రద్దు చేయాలి, ఓపిఎస్ కావాలి" అంటూ నినాదాలు చేశారు.

## పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన
# కార్యక్రమం ముందస్తు ఏర్పాట్లు చేయాలి

**కే. హైమావతి**




**సిద్దిపేట 19:** పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమం ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కె. హైమావతి దిశ నిర్దేశం చేశారుహుస్నాబాద్ నియోజకవర్గం జిల్లాలో 3 మండలాలోనీ గ్రామాల్లో త్వరలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించబోయే పల్లె పల్లె కు పొన్నమన్న, పల్లె పల్లెలో ప్రజాపాలన కార్యక్రమ ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా ఆయా శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.హుస్నాబాద్ నియోజకవర్గ 3 మండలాలు కోహెడ, అక్కన్న పేట, హుస్నాబాద్ మండలంలో పల్లె పల్లె కు పొన్నమన్న, పల్లె పల్లెలో ప్రజాపాలన ద్వారా రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామంలో ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న పథకాలు మరియు గ్రామాల్లో సమస్యలు గూర్చి నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతిలో సభ ఏర్పాటు టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపీడీవోలు ఆదేశించారు. శాఖల అధికారులు గ్రామాల్లో సభలో తెలిపిన దరఖాస్తులను నోట్ చేసుకుని, ఏ స్థాయిలో పరిష్కరించవచ్చు ప్రతిదీ రికార్డు చేసుకుని, ఫైలింగ్ చేసుకోవాలని ఏంపిడిఓ లను ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు వివరాలు, కొత్త రేషన్ కార్డులు సభ్యుల చేర్చిన వివరాలు, గ్యాస్ సబ్సిడీ, సన్నబియ్యం పంపిణీ మరియు సన్నవడ్లకు బోనస్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా లబ్ధిదారులు, రైతు భరోసా మరియు రైతు బీమా పథకాలు లబ్ధిదారులు, కళ్యాణ లక్ష్మీ శాదిముబారక్ చెక్కులు, వడ్డీలేని రుణాలు పంపిణీ, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన వివరాలతో జాబితా తయారు చేసి గ్రామ సభలో పెట్టాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.గ్రామంలో శాఖల వారిగా శాంక్షన్ అయిన పనులు, పనుల పురోగతి గూర్చి శాఖల వారిగా సమీక్ష జరుపుతారు.ప్రతి పనికి ఒక నిర్ణిత కాలం పెట్టీ, ఆ నిర్ణిత కాలవ్యవధిలో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. గ్రామంలో ప్రాధాన్యత అంశాలు డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్స్ ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుగా తేలుకోవాలని ఆదేశించారు.హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి ఈ ప్రోగ్రామ్ గురించి ప్రతి గ్రామం మానిటర్ చేస్తూ, కార్యక్రమం విజయవంతం చెయ్యాలని ఆదేశించారు.

# యువత సమాజ మార్పునకు నడుం బిగించాలి

**– బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**



**పెద్దపల్లిప్రతినిధి,19:**యువత భవిష్యత్తు తమ చేతల్లోనే కలిగి ఉందని, కేవలం చదువుకే పరిమితం కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకుంటూ సంపూర్ణ ఐక్యతతో ముందు కు సాగాలని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహ వేదికగా ఈ నెల 30న ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బోయే హలో స్వేరో- చలో గంగాధర జ్ఞాన సమ్మేళనం వాల్ పోస్టర్‌ను దాసరి ఉష పలువురు స్వేరోస్ నాయకు లతో కలిసి ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ సమాజాన్ని సరైన మార్గంలో నడిపించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు. దేశంలో లేదా సమాజంలో మార్పు రావాలంటే ప్రధానంగా అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే మూడు రంగాలు బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ మూడింటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, చైతన్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు.ఈ నెల 30న ఉమ్మ డి కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండల కేంద్రంలో ఈ మహాసభను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ జ్ఞాన సమ్మేళన సభలో స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆమె వెల్లడించారు.ఈ బహిరంగ సభకు విద్యార్థులు, యువ జన సంఘాలు, శ్రేయోభిలా షు లు, ప్రజలు భారీ సంఖ్య లో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని దాసరి ఉష విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన సర్పంచ్.

**కమాన్ పూర్ ఆగస్టు 19:**రొంపిగుంట సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ వాలీబాల్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. కమాన్ పూర్ మండలం రొంపిగుంట గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక కార్యక్రమానికి వెళ్లిన సర్పంచ్ శ్రీనివాస్ కాసేపు విద్యార్థులతో వాలిబాల్ ఆడి విద్యార్థిని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని నింపుతాయని సర్పంచ్ పేర్కొన్నారు.